## బీఆర్ఎస్‌లోకి ఆర్ఎంపీ సంఘం ప్రతినిధి..


మంత్రి కేటీఆర్‌తో కిశోర్

కథలాపూర్, అక్టోబర్ 17: సిరికొండ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుల సంఘం జిల్లా సభ్యుడు ప్రభురాజ్ కిశోర్ మంగళవారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. చల్మెడ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. చల్మెడ భారీ మోజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

## దుర్గామాతకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మారుతీనగర్, అక్టోబర్ 17 : దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని త్రి శక్తీ ఆలయంలో అమ్మవారికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుడు విధుమౌళి శర్మ ఆశీర్వచనం తీసుకోగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీ చెన్నకేశవాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ సభ్యులు, మహాజన్ నర్సింహులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి..


నినాదాలు చేస్తున్న చల్మెడ, సర్పంచ్ దంపతులు, నాయకులు

కథలాపూర్, అక్టోబర్ 17: దుంపేట గ్రామ సర్పంచ్ అంబటి లత–పురుషోత్తం దంపతులతో పాటు గ్రామానికి చెందిన అంబటి జలేందర్ బీజేపీ నుంచి మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో వేములవాడలో బీఆర్ఎస్‌లో చేరారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నినాదాలు చేశారు. వీరికి చల్మెడ లక్ష్మీనర్సింహారావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, నాయకులు జెల్ల వేణుగోపాల్‌యాదవ్, భూపెల్లి రాకేశ్, పాలెపు రాజేశ్, ఓంకార్ తదితరులున్నారు.

## రాంపూర్‌లో ప్రజాభిప్రాయ సేకరణ

మల్యాల, అక్టోబర్ 17: రాంపూర్ గ్రామంలో గల పునర్జీవ పంప్‌హౌస్ ప్రాంగణంలో నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ నేతృత్వంలో గౌరవెల్లి రిజర్వాయర్ సామర్థ్యం పెంపునకు ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి, రామగుండం వారితో జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. పునర్జీవ పంప్‌హౌస్‌ను నిర్మించడం వల్ల సాగునీరు, తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేవని, వాతావరణం, పర్యావరణానికి ముప్పు వాటిల్లే అవకాశం సైతం లేదని పలువురు రైతులు వేదిక మీద తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. అనంతరం అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ, రైతులు, ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు నివేదించడంతో పాటు ఎస్సారెస్పీ నుంచి ఇందిరమ్మ వరదకాలువ ప్రాజెక్ట్‌లోని గౌరవెల్లి రిజర్వాయర్ సామర్థ్యం 1.140 టీఎంసీల నుంచి 8.230 టీఎంసీల పెంపునకు సైతం ఎటువంటి ఆక్షేపణలు సైతం రాలేదన్నారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి రామగుండం ప్రాంతీయ కార్యనిర్వహణాధికారి భిక్షపతి, జగిత్యాల ఆర్డీవో నర్సింహమూర్తి, మల్యాల తహసీల్దార్ మునీందర్, నీటి పారుదల శాఖ, ఆయకట్టు ప్రాంత అభివృద్ధి ఈఈ సుధాకిరణ్, డీఈఈలు తిరుపతి, రూప్లానాయక్, ఏఈఈ అరుణ్‌కుమార్, సంతోష్‌కుమార్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు, సోషియల్ ఎక్స్‌పర్ట్స్ వెంకటేశం, శేఖర్‌బాబు, నారాయణరావు, నాయకులు క్యాతం భూపతిరెడ్డి, గడ్డం మల్లారెడ్డి, వరుణ్‌రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, ఇస్మాయిల్, రైతులు పాల్గొన్నారు.

# సంజయ్ కల్వకుంట్లకే మా మద్దతు


కోరుట్ల : సంజయ్‌కే మా మద్దతు అంటూ నినదిస్తున్న మాదాపూర్ కాలనీ మహిళలు

**భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వివిధ వర్గాల ప్రకటన**

కోరుట్ల, అక్టోబర్ 17: పట్టణంలోని మాదాపూర్ కాలనీ మహిళలు బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకే మా మద్దతు అని ప్రకటించారు. సుమారు 200 మంది మహిళలు బీఆర్ఎస్ గులాబీ కండువాలు కప్పుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటు వేసి గెలిపించుకుంటామని ఏకగ్రీవంగా నినదించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని మహిళలు ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఇక్కడ మున్సిపల్ ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ, నాయకులు ఎస్కే వాజిద్, అజహర్, కాలనీ మహిళలు రేష్మ, రాజహంస, జమున తదితరులున్నారు.

## ఆటో యూనియన్ సభ్యుల తీర్మానం

మెట్‌పల్లి, అక్టోబర్17: కోరుట్ల నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి డా. కల్వకుంట్ల సంజయ్‌కు మద్దతు పెరుగుతున్నది. సకల జనం జై కొడుతున్నది. మంగళవారం మెట్‌పల్లి కొత్త బస్టాండ్ ఏరియా ఆటో యూనియన్ సభ్యులు జైకొట్టారు. తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి, ప్రతిని అభ్యర్థి డా. సంజయ్‌కు, బీఆర్ఎస్ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్‌రావుకు అందజేశారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు కష్టపడుతామని ప్రకటించారు.


మెట్‌పల్లి : తీర్మాన పత్రం అందజేస్తున్న ఆటో యూనియన్ సభ్యులు

# నర్సన్న సన్నిధిలో కొప్పుల పూజలు


పార్టీలో చేరిన యువకులతో మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, అక్టోబర్ 17: ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి వారి సన్నిధిలో మంత్రి ఈశ్వర్ మంగళవారం పూజలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేతులమీదుగా బీ ఫాం తీసుకున్న మొదటి సారి మంత్రి ఈశ్వర్ స్వామివారి సన్నిధికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు మంత్రోచ్చారణతో ఈశ్వర్ గోత్రనామాదులతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ఆశీర్వదించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, 2003 పుష్కరాల సందర్భంగా ధర్మపురిలో బీఆర్ఎస్ అధినేతగా అప్పుడు కేసీఆర్ చేసిన యాగ ఫలితంగా, ఇక్కడి పండితుల ఆశీర్వచనాలతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ సహకారంతో ధర్మపురి నర్సన్న సాక్షిగా నియోజకవర్గాన్ని, ధర్మపురి క్షేత్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ధర్మపురిని మరింత అభివృద్ధి చేసేందుకు ఈ సారి కూడా కరుణించాలని లక్ష్మీ నర్సింహస్వామి వారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. ఇక్కడ డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, రెనొవేషన్ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## నర్సన్న సన్నిధిలో మంత్రి కొప్పుల పూజలు

మంత్రి కొప్పుల సమక్షంలో నక్కలపేట గ్రామానికి చెందిన రుద్రసేన యూత్, ధర్మపురి టౌన్ నుంచి దగడ్స్ యూత్, మహాసేన యూత్‌కు చెందిన దాదాపు 100 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ధర్మపురికి ఐటీఐ కళాశాల దాదాపు ఖరారైందని, అంతలోనే షెడ్యూల్ విడుదల అయిందని, ధర్మపురికి ఐటీఐ కళాశాల తప్పకుండా మంజూరు చేయిస్తామన్నారు. ఇక్కడ డీసీఎమ్మెస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ చిట్టిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్ తదితరులున్నారు..

# అన్ని వర్గాల అభివృద్ధే సీఎం ధ్యేయం


పసునూర్ స్తూపం వద్ద వాహనదారుడిని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న జడ్పీ ఉపాధ్యక్షుడు

మేడిపల్లి, అక్టోబర్ 17: అన్ని వర్గాల అభివృద్దే సీఎం కేసీఆర్ ధ్యేయమని జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు అన్నారు. భీమారం మండలం పసునూర్ గ్రామంలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, సర్పంచులు ద్యావనపెల్లి అభిలాశ్, కాచర్ల సురేశ్, ఎంపీటీసీలు నెల్లుట్ల పూర్ణిమ, ప్రభాకర్, మకిలి దాస్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉదగిరి రమ్య, ఆదిరెడ్డి, వైస్ చైర్మన్ కొప్పెర లింగారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు భూమారెడ్డి, రావు శ్రీనివాస్‌రావు, అంకం విజయసాగర్, అంగడి ఆనంద్‌కుమార్, చెన్నమనేని అజిత్‌రావు, తన్నీరు శ్రీనివాస్‌రావు, దేశవేని కృష్ణ పాల్గొన్నారు.

## మేడిపల్లి సత్యం వైఖరికి నిరసనగా కాంగ్రెస్‌కు కోనాపూర్ ఎంపీటీసీ రాజీనామా


ఎంపీటీసీ సుజాత-వినోద్‌నాయక్

కొడిమ్యాల, అక్టోబర్ 17: కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై ఎంపీటీసీగా గెలుపొందిన తనకు చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం సరైన గుర్తింపు ఇవ్వలేదని, ఆయన వైకరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కోనాపూర్ ఎంపీటీసీ గుగులోత్ సుజాత–వినోద్ నాయక్ దంపతులు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, నాలుగు సంవత్సరాలుగా సత్యం తమ ఎంపీటీసీ పరిధిలోని కోనాపూర్, సూరంపేట, గంగారాతండా గ్రామాలకు వచ్చిన సమయంలో సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. ఈ విషమయై పలు మార్లు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. చొప్పదండిలో సత్యంకు రాబోయే అసెంబీ ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాదని జోస్యం చెప్పారు. రెండు రోజుల్లో అనుచరులతో మాట్లాడి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు చెప్పారు. కాగా మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనునట్లు విశ్వసనీయ సమాచారం.